శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు
వార్త

## మృతుని కుటుంబాలకు అండగా ఉంటా - మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు



**కందుకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, టీటీడీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గురువారం కందుకూరు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో మృతుల కుటుంబాల ఇంటికి వెళ్ళారు. రోడ్డుషోలో 8మంది మృతిచెందిన విషయం తెలిసిందే. వారిని ఓదార్చేందుకు, వారికి అండగా నిలచేందుకు చంద్రబాబు ఆయా ప్రాంతానికి వెళ్ళి ఓదార్చారు. అంత్య క్రియల కార్యక్రమానికి హాజరయ్యారు. నెల్లూరు, ప్రకాశం జిల్లా టీడీపీ నేతలతో పాటు స్థానిక నేతలను తీసుకెళ్ళి ఆ కుటుంబాలకు అండగా నిలబడ్డారు. కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన గడ్డం మధు ఇంటికి వెళ్ళారు. వాళ్ళ తనయుడిని అక్కున చేర్చుకుని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యనేర్పిస్తానని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ఆ మండలంలోని కొండముడిసిపాలెం గ్రామానికి వెళ్ళి సీనియర్ టీడీపీ నేత కలవకూరి యానాది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో మాట్లాడారు. తన కుటుంబానికి టీడీపీ నేతలు అండగా ఉంటారని భరోసానిచ్చారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం చిన్నకొండయ్య, ఆ మండలంలోని గుళ్ళపాలెనికి చెందిన యు.పురుషోత్తం ఇంటికి వెళ్ళి వారి అంత్య క్రియల్లో పాల్గొన్నారు. తదుపరి ఉలవపాడు మండలం ఆత్మకూరు వరిగచేనుకు చెందిన మృతిచెందిన విజయ, దేవినేని రవీంద్రబాబు కుటుంబాలను పలకరించారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. తమ పార్టీ కార్యాకర్తలను పోగొట్టుకున్నామన్న బాధ జీవితాంతం ఉంటుందని చెప్పారు. తన 45ఏళ్ల రాజకీయ జీవితం ఎప్పుడు ప్రచారం కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున రూ.25లక్షలు అందిస్తున్నామని ప్రకటించారు. ఇది కాకుండా వారి కుటుంబ సభ్యుల్లో చదువుకుంటున్న వారిని ఎన్టీఆర్ ట్రస్టుబోర్డు ద్వారా చదివిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, దామచర్ల జనార్ధన్‌రావు, పోతుల రామారావు, దివి శివరాం, దామచర్ల సత్య, టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు ఇంటూరి రాజేష్, చల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.









**సంతాపం వెలిబుచ్చిన పలు పార్టీల నేతలు:** కందుకూరులో తొక్కిసలాటలో మృతిచెందిన వారికి స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తపరిచారు. వారికి ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాగా వైసీపీ స్థానిక నేతలు కూడా దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.

## కాలువకు మరమ్మత్తులు ప్రారంభం

**చేజర్ల, డిసెంబర్29ప్రభాతవార్త:**చేజర్ల సమీపంలో సోమశిల దక్షిణకాలువకు ఇటీవల పడిన గండికి గురువారం అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. చేజర్లలో వంగవరగు రామకృష్ణారెడ్డి పొలం సమీపంలో గండి పడడంతో ఎగువప్రాంతంలోని పంటలు నీట మునుగుతున్నాయని రైతులు ఆందోళన చేశారు.
దీంతో తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ ఇరిగేషన్ అధికారులతో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని కాలువను పరిశీలించారు. ఎట్టకేలకు మరమ్మత్తులు చేపట్టారు. శనివారంరోజుకు కాలువకు నీటిని విడుదల చేస్తామని ఎఇ వినయ్‌కుమార్ పేర్కొన్నారు.

# క్షణికావేశంతో 8 మంది ప్రాణాలు పోయాయి

### ఈ కుటుంబాలకు పెద్దదిక్కుగా ఆదుకుంటా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు





**కావలి, డిసెంబరు 29 ప్రభాతవార్త** కందుకూరు సభలో తాను పదేపదే తమ్ముళ్ళూ జాగ్రత్త దిగండి అంటూ చెబుతున్నా క్షణికావేశం 8 మంది ప్రాణాలు గాలిలో కలిశాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. కావలి పట్టణ పొట్టి శ్రీరాముల సెంటర్‌లో గురువారం రాత్రి జరిగిన సభలో కందుకూరు మృతుల పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మృతులకు సంబంధించి ఏడు కుటుంబాల వారిని పరామర్శించినట్లు తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల 50 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే సంతాపం తెలిపి ఒక్కో కుటుంబానికి రెండు లక్షలు పంపించారన్నారు. కావలిలో అశేష జనవాహిని సమక్షంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించిన తీరుకు ధన్యవాదాలు చెబుతున్నారన్నారు. ఈ సియంకు సంతాపం చెప్పడం కూడా చేతకాదన్నారు. ప్రధాని స్పందించిన తర్వాత ఈ సైకో సియం స్పందించడం సిగ్గుచేటన్నారు. కందుకూరులోని ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని మన ఆప్తులు 8 మంది ప్రాణత్యాగం చేశారన్నారు. ఈ 8 కుటుంబాల్లోని బిడ్డలను బాగా చదివించే బాధ్యతను తీసుకున్నానన్నారు. ఈ కుటుంబాలకు పెద్దదిక్కుగా వుంటానని మాట ఇచ్చానన్నారు. 8 మందిలో ఆరు మంది పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే మృతి చెందారన్నారు. వీరికి తెలుగుదేశం పార్టీ అంటే ఎంత ప్రేమో అర్థమవుతుందన్నారు. పోలీసుల విధి నిర్వహణ లోపం వల్లే 8 మంది చనిపోయారన్నారు. ఈ ఎస్పీ, డిఐజిలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ కేసులు పెడతారా అని హెచ్చరికలు చేశారు. ఈ కేసులకు భయపడేది లేదని హెచ్చరించారు. కావలి ఎమ్మెల్యే విధ్వంసం చర్యలకు దిగజారి రౌడీయిజానికి పాల్పడుతున్నాడన్నారు. ముసునూరులోని దళితుడైన కరుణాకర్ చేపల వ్యాపారాన్ని చేయనీయకుండా ఎమ్మెల్యే షాపింగ్ మాల్‌కు అతని ఇల్లు అడ్డమవుతుందని దౌర్జన్యానికి పాల్పడి ఆత్మహత్య చేసుకునేలా చేశాడన్నారు. బీద రవిచంద్ర, లోకేష్‌బాబు ఇద్దరు వచ్చి కరుణాకర్ ఇల్లు తాకట్టు నుంచి విడిపించి 9 లక్షలు కట్టి పత్రాలు ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగిందన్నారు. కుటుంబాన్ని అయితే ఆదుకోగలిగామని కరుణాకర్‌ని కాపాడుకోలేకపోయామన్నారు.
అంతేకాకుండా నిన్న గాక మొన్న తెలుగుయువత నాయకుడు పైడి హర్షను ఈ కావలి ఎమ్మెల్యే వేధింపులు తాళలేక పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్నారు.
కావలి ఎమ్మెల్యే వల్ల ప్రజలు, వ్యాపారస్తులు సుఖంగా లేరని, నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి ప్రజలు చెబుతున్నారన్నారు.
ఈ ఎమ్మెల్యే సంగతి చూస్తానని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, మాలేపాటి సుబ్బానాయుడు, పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కురుకొండ్ల రామకృష్ణ, సునీల్‌కుమార్, బొల్లినేని రామారావు తదితర రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.



## హౌస్‌సైట్‌లలో అక్రమాలు - నిగ్గుతేల్చిన సోషల్ ఆడిట్ బృందం



**వరికుంటపాడు డిసెంబర్ 29 ప్రభాతవార్త** జాతీయ ఉపాధీహామి పథకం 2020-21,22 ఆర్థిక సంవత్సరాలకు గాను జరిగిన పనులలో 8 లక్షలా 53 వేల 118 రూపాయాలను రికవరీగా ప్రొసిడింగ్ అధికారి శ్రీహరిరెడ్డి నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో జరిగిన మండల సమావేశంలో వివిధ గ్రామాలకి సంబందించి సుమారు 8 లక్షల రూపాయాలకు పైగా రికవరీకి ఆదేశించారు. అలాగే తూర్పుకొండారెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో జరిగిన ఆడిట్ వివరాలు ప్రకటిస్తుండగా అధికార వైసిపి పార్టీలోని రెండు వర్గాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోపాటు ఘర్షణకు దారితీయడంతో ఆగ్రామంలో పనులపై తిరిగి అంబుడ్సెమెన్ క్వాలిటి కంట్రోలర్ ద్వారా తిరిగి విచారణకు ఆదేశించారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 4 లక్షల 3 వేల రూపాయాలు రికవరీకి ఆదేశించారు. మొక్కలు లేనిచోట తిరిగి మొక్కలు నాటాలని లేకపోతే రికవరీ కట్టాల్సి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గౌదకట్ల వెంకట లక్ష్మమ్మ, అంబుడెట్స్‌మెన్ వెంకటరెడ్డి, ఉదయగిరి ఎపిడి గాయిత్రిదేవి, క్వాలిటీ కంట్రోలర్ వేణుగోపాల్, డిఇఒ సురేష్‌బాబు, ఎంపిడిఒ విజయ్‌భాస్కర్‌రావు, ఎపిఒలు శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి కృష్ణచైతన్య విద్యార్థుల ఆర్థికసాయం




**నెల్లూరు, డిసెంబరు29 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక స్టౌన్‌హౌస్‌పేట లోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న పావని అనే విద్యార్థి రెండుకిడ్నీలు పనిచేయక తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుంది. ఈ సంఘటన తెలుసుకున్న విద్యార్థులు 3.5 లక్షల నగదును సేకరించి విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిల చేతులమీదుగా బాధితురాలికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కష్టాల్లో ఉన్నపుడు ఆదుకోవాలన్న ఆలోచన విద్యార్థుల్లో రావటం గర్వకారణమన్నారు. పావని త్వరగా కోలుకుని మామూలుగా ఇంటికి తిరిగిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల డీన్ శిరీష్‌బాబు అకడమిక్ డీన్ రాంగోపాల్‌రెడ్డి, డిగ్రీ కళాశాల డీన్ సుధారాణి, ప్రిన్సిపాల్ నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు పటిష్టమైన చర్యలు




**నెల్లూరు అర్బన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** జిల్లాలో మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధ్యక్షతన ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంపై జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా జిల్లాలో మత్స్య సంపదను వృద్ధి చేయడంతో పాటు మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాలపై మత్స్యకారుల్లో అవగాహన కల్పించి ఔత్సాహిక మత్స్యకారులను ప్రోత్సహించి వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. చేప ఆహారంను అధికంగా తీసుకోవడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహారం అందుతుందని, చేపల విక్రయ కేంద్రాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేసి తాజా మరియు నాణ్యమైన చేపలను వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 60 శాతం రాయితీ, ఇతరులకు 40 శాతం రాయితీ ద్వారా అనేక పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో ఆక్వాహబ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్దేశించిన గడవు లోగా గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ముఖ్య ఉద్దేశాం, ఈ పథకం కింద చేపట్టిన పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## దేశ చరిత్రలో ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**మనుబోలు, డిసెంబరు 29 ప్రభాతవార్త** విద్యా వ్యవస్థలో మౌలిక వసతులు కల్పించి దేశ చరిత్రలో ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక బాలుర, బాలికల హైస్కూలు ప్రాంగణంలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాడు-నేడు, అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు ప్రవేశపెట్టి విద్యారంగంలో మౌలిక వసతులు కల్పించిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కితాబు ఇచ్చారు. ఆర్థిక స్వావలంబనలో భాగంగా వెట్టిచాకిరి, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపే ప్రయత్నంలో ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకానికి 20 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిందని తెలిపారు. విద్యారంగానికి మౌలిక వసతులు విద్యార్థుల కొరకు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు.
నెల్లూరు జిల్లాలో 34 మండలాల్లో 32 వేల మంది విద్యార్థులకు ట్యాబ్‌ల కోసం 5 కోట్ల పది లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 24,780 మంది విద్యార్థులకు 14.66 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఒక్క మనుబోలు మండలంలో 392 మంది విద్యార్థులకు కోటి 26 లక్షల రూపాయలు తమ ప్రభుత్వం వెచ్చిందని కాకాణి తెలిపారు.
ఈ సభలో ముందుగా ఎంఇవో శేషాద్రివాసు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపిపి తిక్కవరపు వెంకట రమణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు దువ్వూరు రాజేశ్వరి, తుపాకుల కల్పన, ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు, నెట్ క్యాబ్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, పంచాయతీరాజ్ డిఇ సూర్యచంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ కార్తీక్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ రవికుమార్, పార్టీ నాయకులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏడం మల్లికార్జునరెడ్డి, ఎస్.రామిరెడ్డి(వెంకన్నపాళెం), గోపిరెడ్డి, ఎన్.పద్మనాభరెడ్డి, సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు, కుమార్ రవి, ఎంపిటిసి గుమ్మడి వెంకట సుబ్బయ్య, పార్టీ నాయకులు ఎస్‌కె చాన్‌బాషా, మరుపూరు మోహన్, దాసరి మహేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్-తృటిలో తప్పిన ప్రమాదం

**చేజర్ల, డిసెంబర్29ప్రభాతవార్త:**చేజర్ల మండలం ఆదూరుపల్లిలో గ్యాస్ లీక్ కావడంతో పెనుప్రమాదం తప్పింది. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆదూరుపల్లి బస్టాండు సెంటర్‌లో ఉన్న నెలమల్లి పెంచలయ్య ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించాయి . పెంచలయ్య వికలాంగుడు కావడంతో గట్టిగా కేకలు వేశాడు. ఇరుగుపొరుగువారు గమనించి గ్యాస్‌ను ఆపివేసి ప్రమాదంనుంచి తప్పించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మినిలారీ బోల్తా- 8 మందికి గాయాలు



**ఉదయగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామం నుండి శుభకార్యానికై వచ్చిన టాటాఏసి -ఎపి మినిలారీ సుమారు 20 మందితో ఉదయగిరి వైపు వెళుతు మాసాయిపేట దగ్గర వున్న ప్రమాదకరమైన మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ని తప్పించే ప్రయత్నంలో పక్కన ఉన్న డివైడర్‌ను గుద్దుకొని వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మందికి గాయాలు అయ్యాయి. అక్కడ కి చేరుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 వాహనం క్షతగాత్రులను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త:**ఇందుకూరుపేట మండలం నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది ,విద్యార్దులు మత్యకార నాయకులు మైపాడు యువనాయకుడు దువ్వూరు కళ్యాణ్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వం పిల్లలకు అందించే ట్యాబ్‌లను కళ్యాణ్‌రెడ్డి చేతుల మీదుగా పిల్లలకు అందించారు. ఈ సందర్బంగా కళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతు ఈట్యాబ్‌ల ద్వారా పిల్లలు మరింత ఉన్నత విద్యను నేర్చుకొని స్కూల్‌కి, ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి,ఎంఇఒ శ్రీహరిబాబు,ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు,నర్సాపురం సర్పంచ్ తాతా సురేంద్ర,మైపాడు శివాలయం చైర్మన్ కనుపూరు సురేంద్ర, మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య,మత్యకార నాయకులు పామంజి నరసింహులు,శ్రీహరి కోట ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలి



**ఇందుకూరుపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట,తోటపల్లిగూడూరు ,ముత్తుకూరు మండలాలలోని డీలర్స్‌తో అగ్రికల్చర్ ఏడి రాజ్‌కుమార్ సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం రబీసీజన్‌కు రైతులకు కావల్సిన ఎరువులు ,పురుగుల మందులు విత్తనాలు అధిక ధరలకు అమ్మకూడదని ఎంఆర్‌పి ధరకన్నా ఎక్కువ అమ్మిన ఎడల కట్టిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.రైతులు కొన్న ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని తెలియజేశారు. ప్రస్తుతం రైతులకు ఎరువులు పురుగు మందులు అనేవిఅందుబాటులో ఉంచి వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని డీలర్లు మరియు డీలర్లనాయకులకు సూచించారు.మూడు మండలాలలోని స్దానిక మండల వ్యవసాయాధికారులు ప్రతి డీలర్‌షాపుపైన నిఘా పెట్టబడిందని కావున ప్రతి డీలర్ కూడా నాణ్యమైన వస్తువులనే రైతులకు విక్రయించాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎంఎఒడి రఘునాదరెడ్డి, డీలర్స్ అసోసియేషన్ నాయకులు సురేంద్రరెడ్డి,నరేష్ మోహన్‌కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ట్యాబ్‌లు పంపిణీ



**వెంకటాచలం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వెంకటాచలం మండలంలోని గుడ్లూరువారిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వి.వి.రమణ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శక్తిని పెంచుకునేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయని, ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవచ్చన్నారు. ల్యాప్‌ట్యాప్ ద్వారా పెరుగుతున్న సమాజంలో అనేక మార్పులను ట్యాబ్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, లక్ష్మణరాజు, విజయ్, ప్రసాద్, జ్యోతి, సునీలకుమారి, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విఎస్‌యు కావలి జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం



**కావలి రూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలిజోన్ క్రికెట్ పోటీలు గురువారం కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో డాక్టర్ డిఆర్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభమైనాయి. జవహర్ భారతి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మన్నేపల్లి వెంకటేశ్వర్లు, కావలి వన్‌టౌన్ ఎస్ఐ పి.జమాల్ వలి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ క్రికెట్ క్రీడాకారుల్ని జమాల్ వలి శాలువాలతో సత్కరించారు. సెమీ ఫైనల్స్‌లో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, జవహర్ భారతి డిగ్రీ కళాశాల తలపడ్డాయి. జవహర్ భారతి కళాశాల 84/4 పరుగులు సాధించి ఫైనల్‌కి అర్హులైనారు. రెండో మ్యాచ్ అల్లూరు రామకృష్ణ డిగ్రీ కళాశాల 71/10 పరుగులు చేయగా కావలి ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల 72 పరుగులు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా విజయం సాధించి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించారు. రేపు ఉదయం 9 గంటలకు విక్రమ సింహపురి యూనివర్శిటీ కాలేజి కావలితో తలపడనున్నారు. ఈ క్రీడా పోటీలకు యూనివర్శిటీ పరిశీలకులు సి.హెచ్.మణికంఠ వ్యవహరించారు. వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ కె.తిరుపాల్, వి.శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, పి.భాస్కరరావు, రమణయ్య, బాపట్ల శ్రీనివాసరావులు సహాయ సహకారాలు అందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా అత్యుత్తమ క్రీడాకారులు శ్రీకాంత్, లక్ష్మీనారాయణలు వ్యవహరించారని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## గుర్రం సునీల్ ఆధ్వర్యంలో చంద్రబాబు సభకు బైక్ ర్యాలీ



**కావలి రూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలిలో నిర్వహించిన సభకు కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ పంచాయతీ నుండి నెల్లూరు పార్లమెంటు యువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో గురువారం 500 బైక్‌లతో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. గుర్రం సునీల్ చేపట్టిన బైక్ ర్యాలీ అందర్నీ ఆకట్టుకుంది. చంద్రబాబు జిందాబాద్ అన్న నినాదాలతో వారంతా కావలికి పెద్ద సంఖ్యలో వెళ్లారు.

## మనుబోలులో సచివాలయ కన్వీనర్ల ఎంపిక



**మనుబోలు, డిసెంబరు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి 62 వేల వాలంటరీ పోస్టుల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. స్థానిక కోదండరాంపురం వెంకటేశ్వర కళ్యాణమండపంలో మనుబోలు, వెంకటాచలం సచివాలయ పరిధిలోని కన్వీనర్ల ఎంపిక కార్యక్రమంలో భాగంగా రెండు మండలాల వాలంటీర్లు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. వచ్చే ఎన్నికలలో వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. 2023 సంవత్సరంలో పెన్షన్ 2,750 రూపాయలు పంపిణీ చేసే సమయంలో వాలంటీర్లు ప్రతి వికలాంగుడు, వృద్ధుల వద్దకు గౌరవంగా, మర్యాదగా వెళ్లి తమ ప్రభుత్వం చేసే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించాలన్నారు. వైసిపి ప్రభుత్వం గెలవాలంటే వాలంటీర్లదే కీలక పాత్ర అన్నారు. మనోబోలు 14 సచివాలయాలు, వెంకటాచలం 30 సచివాలయాల్లో ఒక్కొక్క సచివాలయానికి ఇద్దరు పురుషులు, ఒక మహిళ కన్వీనర్లు వుంటారని తెలిపారు. రెండు మండలాల్లో 44 సచివాలయలలో 132 మంది కన్వీనర్లను మంత్రి ఈ సందర్భంగా వేదిక మీద ప్రకటించారు.ఈ సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, వైసిపి మహిళా నేత కోడూరు కల్పలత(గూడూరు), వెంకటాచలం వైసిపి మండల కన్వీనర్ మందల వెంకట శేషయ్య, నెబ్ కబ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎడం మల్లికార్జునరెడ్డి, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, గుమ్మడి వెంకట సుబ్బయ్య,ముంగర రవీందర్‌రెడ్డి, చల్లా నవకోటి, చల్లా రవి, దాసరి మహేంద్ర వర్మ, మరుపూరు మోహన్‌నాయుడు, కూరపాటి మోహన్, ఎస్.కె.చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజేపితోనే రాష్టాభివృద్ధి జరుగుతుంది



**రాపూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త:** రాష్టంలో భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వెంకటగిరి నియోజకవర్గం బిజేపి ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. గురువారం ఆయన రాపూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రసుత్తం రాష్టంలో జరుగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలోనే కేంద్ర ప్రభుత్వం నిధులే కారణమని తెలిపారు. ప్రధానంగా వెంకటగిరిలో మాజీ ఉపరాష్టపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కృషితో పెద్ద ఎత్తున ఇళ్లు, సిమెంటు రోడ్లు, తాగునీటి పథకాలకు నీదులు మంజూరు కావడం జరిగిందన్నారు.అయితే బిజేపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతో చేస్తున్న అభివృద్ధి మొత్తం తామే చేస్తున్నామంటూ అధికార పార్టీ నాయకులువ్యాఖ్యానించడం హాస్యస్పదం అన్నారు.త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లనుసాధించి అధికారంలోకి రావడం తధ్యమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై తాను గ్రామాలలోపర్యటించి వాటి పరిష్కారానికి అధికారులను సంప్రదించి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలోమండల బిజేపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, నాయకులు వెంకటరత్నం, ప్రదీప్ రెడ్డి, వెంకటాద్రి, శ్రీనయ్య,కృపావతి, బుజ్జమ్మ తదితరులున్నారు.

## టిడిపి కార్యకర్తల మృతికి నివాళి



**రాపూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కందుకూరులో బుదవారం రాత్రి టిడిపి జాతియ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సభలో జరిగిన తోక్కిసలాటలో మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు గురువారం రాపూరులో టిడిపి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారి మృతికి కోవ్వోత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం మృతుల చిత్రపఠాలను ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదవశాత్తూ జరిగిన ఈ ప్రమాదంలో కార్యకర్తలు మృతి చెందడం భాధాకరమని నేతలు వ్యాఖ్యానించారు. మృతుల కుటుంబాలను అదుకునేందుకు చంద్రబాబు నాయుడు ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల ఏక్స్‌గ్రేసియా ప్రకటించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంటు మైనారిటీ ఉపాధ్యక్షుడు,రాపూరు పట్టణ పార్టీ ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్,తిరుపతి పార్లమెంట్ నాయులు నువ్వుల శివరామకృష్ణ, నాయకులు బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి,డాక్టర్ వేణుగోపాల్, వసంతం,లక్కాకుల విజయ బాస్కర్, శ్రీపురం రాజా, పుల్లయ్య ,అహమద్ తదితరులు వున్నారు.

## ధ్యానంతో వత్తిడిని తగ్గించవచ్చు



**కొండాపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:** ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు వత్తిడిని తగ్గించవచ్చునని యోగ గురువు రాజగోపాల్ అన్నారు. గురువారం కొండాపురం మండలంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆత్మస్థైర్యాన్ని పొందుతారని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం యోగా, ధ్యానం చేయడం వల్ల యువత అన్ని రంగాలలో ముందంజలో వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నందవరం స్కూల్లో ట్యాబ్‌లు పంపిణీ



**మర్రిపాడు,డిసెంబర్29ప్రభాతవార్త:** మండలంలోని నందవరం ఎపి మోడల్‌స్కూల్లో గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. నందవరం మోడల్ స్కూల్ లోని 8వ తరగతి విద్యార్థులకు తహసిల్దార్ హేమంత్‌కుమార్, ఎంఇఒ లు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జి.రామ్మోహన్, స్కూల్ పిఎంసి వైస్‌చైర్మెన్ ఎం.జనార్ధన్ నాయుడు , స్కూల్ మాజీ అఫిషియో మెంబర్ సి.హెచ్.శ్రీనివాసులు, ప్రిన్స్‌పాల్ కె.శారదాకుమారి, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మృతిచెందిన కార్యకర్తలకు నివాళులర్పించిన నాయకులు



**వరికుంటపాడు,డిసెంబర్29ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనలో భాగంగా బుధవారం రోజు జరిగిన రోడ్డుషో తొక్కిసలాటలో మృతిచెందిన 8మంది పార్టీ కార్యకర్తలకు గురువారం వరికుంటపాడుమండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌చంద్రా మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో మృతిచెందిన వారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతిచెందిన కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఎల్లప్పుడూ ఆ కుటుంబాలకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం టిడిపి నేతలు కావలి చంద్రబాబు పర్యటన నాయుడు కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్రావెంకయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు పావులూరి రవీంద్రబాబు, మండల తెలుగుయువత అధ్యక్షులు ముజ్జె లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పొలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలగొర్ల వెంకటయ్య, సోకా మహేష్, ఆరెకొండ వెంకటరత్నం, రాయవరపు రంగయ్య, వేమూరి మధు, కొండలరావ్, రావెళ్ళగోపికృష్ణ, ఆరోస్, లాబాస్, వెంగయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వాలింటరీలు,కన్వీనర్లు కలిసి సమన్వయంతో పనిచేయాలి



**కలువాయి డిసెంబర్ 29 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్ద ద్వారా అందించే సంక్షేమపదకాలు గడగడపకు వెళ్లి ప్రజలకు అందించే ప్రక్రియలో భాగంగా వాలింటరీలు కన్వీనర్లు కలిసి సమన్వయంతో పని చేయాలని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.కలువాయిలోని వాలింటరీలు వైసిపి సమన్వయ కర్తలతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు.నూతనంగా ఎంపికైన కన్వీనర్లను ఈ సందర్బంగా అభినందించారు.ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు మూడు సంవత్సరాలలో వాలింటరీ వ్యవస్ద అత్యంత బలోపేతంగా తయారై సేవలందిస్తుందని అనా న్నరు.గడపగడపకు మన ప్రభుత్వంలో సిఎం జగన్ అందరి సమన్వయం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సమన్వయ కర్తలు కూడా గడగడపకు వెళ్లి ప్రజా వ్యవస్దలో జరిగే ఈకార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. సంక్షేమాలు వివరించి సమస్యలను గురి ్తంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి,జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి,పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,పెంచలకోన ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, అన్ని గ్రామల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు వాలింటరీలు,సమన్వయకర్తలు పాల్గోన్నారు.

## ఏక్సైజ్‌లో పట్టుబడ్డ వాహనాల వేలం ద్వారా రూ.1,30,500

**రాపూరు, డిసెంబరు 29 ప్రబాతవార్త:** ప్రోహిబిషన్ అండ్ ఏక్సైజ్ వారు వివిధ కేసులలో పట్టుకున్న 7 ద్విచక్రవాహనాల వేలం ద్వారా రూ.1,30,500 రాబడి వచ్చినట్లు సెబ్ రాపూరు ఇన్‌చార్జ్ సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాపూరు సర్కిల్ కార్యలయంలో సెబ్ డిఎస్పీ క్రిష్ణకిశోర్ రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో పలువురు వేలం పాట దారులు పాల్గోని 7 వాహనాలను రూ. 1,30,500లకు దక్కించుకున్నట్లు తెలిపారు.

## నాలుగు సంవత్సరాలుగా మీకు అభివృద్ధి కనపడలేదా



**రాపూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త:** నాలుగు సంవత్సరాలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేగా వున్న మీకు అభివృద్ధి కనపడలేదా అని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వర్గానికి చెందిన రాపూరు మండల వైసిపి నాయకులు ప్రశ్నించారు. బుదవారం రాపూరులో జరిగిన సచివాలయాల కన్వినర్‌లు, వాలంటీర్ల సమావేశంలో నాలుగేళ్ళుగా నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేక పోయము అని ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యనించిన నేపద్యంలో వైసిపి నేతలు రాపూరులోని బాలాజీ కళ్యాణమండపంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఈ వ్యాఖ్యాలు చేశారు. ఈ సందర్బంగా వైసిపి నేత దందోలు నారాయణ రెడ్డి మాట్లాడుతూ మ్యానిపేస్టోలో ఇచ్చిన హామీలను 92 శాతం అమలు పరిచిన ఘనత సియం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదే నని ఆయన తెలిపారు. అటువంటి ముఖ్యమంత్రి పాలనపై విమర్శలు సరి చేయడం సరికాదన్నారు.మరో వైసిపి నేత కలపాటి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో విదాలుగా అభివృద్ధి చేస్తూ వుంటే ఆయనపై విమర్శలు చేయడం ఎమిటనీ ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు మీరు ఏ పార్టీలోనుండి వచ్చి మీరు ఎమ్మెల్యేగా ఓట్లు అడిగారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీలో వుంటు రాష్టాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న సియంను విమర్శించడం సరికాదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు దందోలు నారాయణ రెడ్డి, కలపాటి మధుసూధన్ రెడ్డి, బత్తిన సంజీవ రెడ్డి, కేతు సుబ్బారెడ్డి, దేవళ్ళ అంకయ్య, మూరంరెడ్డి రామిరెడ్డి,సలాం,రమణయ్య, ప్రసాద్ రెడ్డి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ప్రజాదరణకు ఓర్వలేని దేశం నేతలు




**బిట్రగుంట, డిసెంబరు 29 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి దేశం నేతలు ఓర్వలేక విమర్శలకు దిగుతున్నారని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు విమర్శించారు. మండల వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకొని పోతుంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను దృష్టిలో వుంచుకొని దృష్టిని మరల్చేందుకు దళితుడైన పైడి హర్ష ఆత్మహత్యయత్నం నాటకాన్ని టిడిపి నేతలు రూపొందించారని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్, పోలీస్ యంత్రాంగంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర చేసిన వ్యాఖ్యల్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వార్డు మెంబర్ కూడా కాని పైడి హర్షని తమ పార్టీలోకి తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే హింసించి రౌడీషీట్ ఓపెన్ చేశారన్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. పైడి హర్షకు గతంలోనే నేర చరిత్ర వుందని అటువంటి వ్యక్తి ఎమ్మెల్యే చుట్టు తిరిగితే తామే పార్టీలోకి వద్దని తిరస్కరించామన్నరు. నిరాదార అరోపణలు చేయడం టిడిపి నేతలు మానుకోవాలని ప్రజాక్షేత్రంలో తమ సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపించాలే కాని వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదన్నారు. సమావేశంలో మండల వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యానాయుడు. పర్రి అంకులయ్య, పార్టీ దళిత నేతలు పాల్గొన్నారు.

## పేదల ఆకలితీర్చిన ఉపాధ్యాయరాలు శాంతిప్రియ



**కావలి రూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి ఇందిరానగర్‌లో నివాసం వుంటున్న ఉపాధ్యాయరాలు శాంతిప్రియ తన భర్త పి.వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి పరిసర ప్రాంతమైన బుడమగుంట కాలనీలోని నిరుపేదలైన 150 మందికి చికెన్ బిర్యానీ, స్వీట్స్, అరటిపండ్లు, కోడిగుడ్లతో రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడారు. ఉపాధ్యాయరాలు శాంతిప్రియ ఎటువంటి ఆడంబరాలకు వెళ్లకుండా పేదలకు ఆకలి తీర్చడం సంతోషంగా వుందన్నారు. 150 మందికి సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆకలి తీర్చడం గొప్ప విషయమన్నారు. ఎవరు కూడా వృధాగా ఖర్చు పెట్టకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత శాంతిప్రియ, సంస్థ గౌరవాధ్యక్షులు యం.అజిత్‌బాబు, ఆర్‌విడి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు-నలుగురికి గాయాలు



**సంగం డిసెంబర్ 29 ప్రభాతవార్త** సంగం మం డలం కోలగట్ల వద్ద కారు చెట్టును ఢీకొంది. నెల్లూ రు వైపు వెలుతున్న కారు ప్రమాదవశాత్తు అదుపు తప్పి చెట్టుకు ఢీకొనగా 4 గురుకు గాయాలు అ య్యాయి. ఈకారులో 9 మంది ఉండగా అందులో 4గురుకి గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దళితుల ద్రోహి వైసీపీ ప్రభుత్వం



**కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త :** దళితుల ఓట్లతో దగ్గెనెక్కిన ఈ వైసీపీ ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసి వారిని ఇబ్బందుల పాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పరసా రత్నం ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ పట్నంలో డాక్టర్ సుధాకర్ మొదలుకుని నేటి శ్రీహర్ష వరకు ఎంతో మంది దళితులను ఈ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేవలం మాటలే తప్ప చేతల వ్యక్తి కాదని ఇప్పటికే అనేకసార్లు రుజువయ్యాయన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ బ్రతిమిలాడుకుని అధికారంలోకి వచ్చి ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి సొంత ఖజానాను నింపుకోవడంలోనే ముఖ్యమంత్రి సఫలీకృతులయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గుడ్‌బై చెప్పడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కోవూరుకు రానున్న మాజీ ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సమిష్టికృషి అవసరమన్నారు.

మృతులకు నివాళులు.. బుధవారం కందుకూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి ప్రోగ్రామ్‌లో అశువులు బాసిన 8 మందికి తమ పార్టీ తరపున ప్రత్యేక నివాళులు అర్పిస్తున్నామని కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం నిరంతరం కృషి చేసే వారు మృతి చెందడం పార్టీకి తీరనిలోటేనన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించడమే కాకుంఅ వారికి స్వాంతన కలిగించేలా మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక, మద్యం మాఫియాలు పూర్తిగా చలరేగిపోతున్నాయన్నారు. వీటి వలన రహదారులు పూర్తిగా ధ్వంసమై పోతున్నాయన్నారు. శుక్రవారం జరిగే చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పట్టణాధ్యక్షుడు సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పోతిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణచైతన్య, శ్యామ్, తదితరులు ఉన్నారు.

## “మాస్క్ అను నేను” కార్యక్రమం ప్రారంభం




**మర్రిపాడు, డిసెంబర్29 ప్రభా త వార్త:** మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సి.హెచ్.కల్పన ఆదేశాల మేరకు పోలి రెడ్డిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో ‘మాస్క్ అను నేను ” కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నర సారెడ్డి ఆధ్వర్యంలో చిన్నమాచనూ రు హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ ఖాజా ముబారక్ విద్యార్థులకు కరోనా వ్యా ధి మీద అవగాహనలో భాగంగా ‘మాస్క్ అనునేను’ కార్యక్రమాన్ని నిర్వహించారు. (ఎం-మీ, ఎ-అందరినీ, ఎస్-సురక్షితంగా , కె-కాపాడుతామని) సూచిం చడంతో పాటు విద్యార్థులకు కీటకజనిత వ్యాధులు గురించి , పరిసరాల పరిశుభ్రత గురించి , వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఎఎన్ఎం సుప్రియా, ఆశాలక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త :** గ్రామాల్లో పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా వలంటీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని ఐదవ సచివాలయంలో గురువారం ఆయన వలంటీర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ సచివాలయం పరిధిలో జనవరి 3,4,5 తేదీల్లో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉన్న దృష్ట్యా వలంటీర్లు ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు ఎం.చిర ంజీవి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, కోఆప్షన్ సభ్యుడు జుబేర్ బాషా, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, బాలాజీ, అంకయ్య, తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన సేవలు అందిస్తాం



**కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోవూరు శాఖ సాధారణ సమావేశం స్థానిక బైనాసన్స్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఉప ఖజానాధికారి పి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా లైఫ్ సర్టిఫికేట్ ఇన్‌కమ్ ట్యాక్స్ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నా నిరభ్యంతరంగా తనను అడగవచ్చున్నారు. ఈ సందర్భంగా 2023 డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏ. సుబ్బారావు, కార్యదర్శి జయరామయ్య, అసోసియేట్ అధ్యక్షులు షాన్‌వాజ్ బేగం, సంయుక్త కార్యదర్శి టి. రమణయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ట్యాబ్‌లు పంపిణీ



**బుచ్చి డిసెంబర్ 29 ప్రభాతవార్త** పేద విద్యార్థులు కూడా కార్పోరేట్ విద్యార్థులతో పోటిపడలని, వారికి ఉజ్వల భవిష్యత్తు రావాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్‌లు అందజేశారని బుచ్చిరెడ్డిపాళెం నగర మున్సి ఫల్ చైర్మెన్ షేక్ .షాహుల్, కౌన్సిలర్ షకిలాబేగం, కౌన్సిలర్ పఠాన్ న స్రీన్, డాక్టర్ అల్లాబక్షు కొనియాడారు. ఖాజనగర్ ఉర్దూ బాలికల హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపీణి చేసిన సందర్భంగావారు మాట్లాడుతు దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిఈకార్యక్రమాన్ని చేపట్టారనివారు ప్రశంసించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఓ చరిత్ర, ఒ అద్భుతం అని కొనియాడారు.

**జగన్‌మామ ...** విద్యార్థుల మీద పెట్టుకున్న ఆశలకు అణుగుణంగా ప్రతి విద్యార్థి భాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## చంద్రబాబు సభకు తరలివెల్లిన టిడిపి శ్రేణులు



**అల్లూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలికి విచ్చేస్తున్న సందర్భంగా గురువారం గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీ ల్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో అల్లూరు టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అల్లూరు గోడౌన్స్ వద్ద నుండి సుమారు 200 ఆటోలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామంలో ర్యాలీగా బాణాసంచా శబ్దాలతో కావలిలో జరుగుతున్న రోడ్‌షోకు తరలివెళ్లారు. ఇం తపెద్ద సంఖ్యలో రోడ్‌షోకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లడంతో అల్లూరు మండల టిడిపి శ్రేణు లు ఆనందంతో సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బండి శ్రీనివాసులురెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, పెనుమల్లి శ్రీకాంత్‌రెడ్డి, పొనకా హర్షిత్‌రెడ్డి, అరగల రమణయ్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి జగన్మోహన్‌రావు, అల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కావలికి తరలివెళ్లిన వారిలో వున్నారు.

## భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వానికి ముందడుగు



**వింజమూరు, డిసెంబర్29ప్రభాతవార్త:** భారతప్రధాని నరేంద్రమోడి జి-20దేశాల సారధిగా ఐక్యరాజ్యసమితిలో భాగమైన భద్రతామండలిలో శాశ్వత సభ ్యత్వానికి ప్రధాని ప్రయత్నం ముందడుగుగా ఉందని ఎపిఆర్ఎస్ఎం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వై.వి.రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నేతాజీ డిగ్రీ కళాశాలలో భారతదేశ జి-20సారధ్యం దేశాభివృది ్ధకి దోహం అనే అంశంపై ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదికా అమృత్‌మహోత్సవ్ కార్యక్రమంలో జి-20కి సారధ్యం వహించడం భార తదేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. జి-20సారధ్యం రాబోయే రోజుల్లో ఐక్యరాజ్యసమితి సెక్యూర్టీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం పొందేందుకు ముందడుగని తెలిపారు. పారిశ్రామిక , ఆరోగ్య, విద్య, వైద్యం, వాతావరణం , ఆర్థిక అసమానతలు తదితర 43 సబ్‌కమిటీలు జి-20లో చర్చిస్తారన్నారు. విద్యార్థులు దేశం పట్ల ప్రేమను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్స్‌పాల్ సుధాకర్‌రెడ్డి, కరస్పాం డెంట్ గురజాల గోపి, అపస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు ప్రొఫెసర్ వైవిరామిరెడ్డిని ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

## 42వరోజుకు చేరిన పవనన్న ప్రజా బాట

**ఆత్మకూరు, డిసెంబర్29ప్రభాతవార్త:** జనసేన పార్టీ సిద్ధాం తాలను ప్రజల ముందుకు తీసుకెళుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఆత్మకూరు పట్టణంలో ఆత్మకూరు నియో జకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ‘పవనన్న ప్రజా బాట’ పాదయాత్ర గురువారం తో42వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పట్టణంలోని నాగేంద్రపురం కందివీధి ప్రాంతంలో జనసేనపార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించారు.

## పంచాయితీ రాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**బుచ్చి డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ మినిసి ్టరియల్ ఉద్యోగుల సంఘం బుచ్చి రెడ్డిపాళెం తాలూకా యూనిట్ ఎని ్నకలు ఏకగ్రీవం అయినట్లు ఎని ్నకల అధికారి, ఎంపిడిఒ నరసింహారావు తెలిపారు. అద్యక్షులుగా కోవూరు ఆనందరావు, ఉపాధ్యాక్షులు బ్రహ్మేష్, ప్రధానకార్యదర్శిగా యం రత్నకు మారి, సంయుక్త కార్యదర్శిగా పి సునీత, కోశాధికారిగా యర్రయ్య, జిల్లా కౌన్సిలర్-1 ఎం ప్రమీలా, జిల్లా కౌన్సిలర్ -1 కె విమలాను ఏకగ్రీవంగా ఎన్నుట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జగనన్న ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మీకు లేదు



**సైదాపురం, డిసెంబరు 29, పభాతవార్త:** రోజుకో మాట పూటకో పార్టీ మారే మీరు జగనన్న ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని రాష్ట్ర సంగీత అకాడమీ చైర్‌పర్సన్ పొట్టేళ్ల శిరీష ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డిపై ధ్వజవమెత్తారు. మండల కేంద్రమైన సైదాపురంలో ఆమె గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తుంటే ఆయన దయతో మీరు ఎమ్మెల్యే అయి, నాలుగు సంవత్సరాలు అధికారం అనుభవించి ఇప్పుడు విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. ప్రజలకు పింఛను ఇచ్చేది ఓట్ల కోసం కాదని, అలా అనుకుంటే విద్యార్థులకు ట్యాబులు జగనన్న ప్రభుత్వం పంపిణీ చేసిందని, వారికి ఓట్లు లేవు కదా అని ఆమె ప్రశ్నించారు. ఎస్ఎస్ కెనాల్‌ను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మీరు విమర్శించడం సరైనది కాదని, గతంలో ఆర్థిక శాఖా మంత్రిగా మీరు పని చేసినప్పుడు ఎస్ఎస్ కెనాల్‌ను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం రోడ్లు వేయడంలేదని చెప్పారు కానీ మీరే కదా సైదాపురం మండలంలో సుమారు రూ. 45 కోట్లు రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన వేశారని గుర్తుంచుకోవాలన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే మీరు జగనన్న ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిపై ధ్వజమెత్తారు. ఆమె వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సచివాలయ కన్వీనర్‌గా పురుషోత్తం



**వింజమూరు, డిసెంబర్29ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ సచివాలయ కన్వీనర్‌లుగా స్థానిక ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం, కాటంరెడ్డి బాబురెడ్డి, మలబంటి రమణమ్మలను ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నియమించింది. ఈసందర్భంగా పల్లా పురుషోత్తం మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్‌గా తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు అప్పగించడం తన కర్తవ్యంగా భావిస్తానన్నారు. తనకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని, 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు .తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యల్లాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వింజమూరు, డిసెంబర్29ప్రభాతవార్త:** వింజమూరుకు చెందిన యల్లాల శ్రీనివాసులురెడ్డి కుమారుడు యల్లాల వెంకటరామిరెడ్డి ఇటీవల మృతిచెందాడు. కాగా విషయం తెలుసుకున్న ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు గురువారం వారి స్వగృహానికి వెళ్ళి ఉత్తర క్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘు నాధరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, యల్లాల రమణారెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు



**కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీ య రహదారి లో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగ దీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా య బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనం తరం స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండు వగా చేప ట్టారు. అంత కుముందు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్ర మాన్ని ఘనంగా చేపట్టారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ట్రస్టీ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి- విజయలక్ష్మి దంపతులు, మేనేజర్ వెంకట రమణారెడ్డి, తది తరులు ఉన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త** : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రోడ్ షో శుక్రవారం కోవూరు పట్టణంలో జరగనున్న నేపథ్యంలో స్థానిక బజారు సెంటర్‌లో ట్రాఫిక్, తదితర అంశాలను రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి గురువారం నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బజారు సెంటర్‌లో గల ట్రాఫిక్ తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాం తంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని కోవూరు సీఐ రామ కృష్ణారెడ్డికి సూచించారు. అదేవిధంగా స్థానిక బజారు సెంటర్ ప్రాంతంలో ఇల్లు ఉన్న వారు ఇంటిపైకి ఎవ రినీ వెళ్లనివ్వద్దని , ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే వారే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక బజారు సెంటర్ నుంచి తాలూకా ఆఫీస్ వరకు పరిశీలన చేపట్టారు. ఆయన వెంట కోవూరు సీఐలు రామకృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, ఎస్సై వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా



**సీతారామపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త** రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి అధిష్టానం ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఉదయగిరి మాజీ ఎంపిపి చేజర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత చేజర్ల సుబ్బారెడ్డి పేర్కున్నారు. గురువారం సీతారామపురంలోని బిట్-1 ఎంపిటిసి పి.సి అల్లూరు రాజు నివాసంలో ఆయన విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను అనుసరిస్తు పార్టీకోసం నిరంతరం కష్టపడ్డామని అదే విధంగా 2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలో తమను ఎన్ను ఇబ్బందులకు గురి చేసినప్పటికి ఉదయగిరి ఎంపిపి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తు కార్యకర్తలకు అండగా ఉన్నామని అన్నారు. అప్పటి అదికారులు,పోలీసులు తమ పై కక్ష సాధింపు చర్యలు చేసినా దైర్యంగా నిలబడుతు కార్యకర్తలను కాపాడుకుంటు పార్టీని బ్రతికించుకున్నామని అయితే 2019 ఎన్నికలలో వైసిపి అదికారంలోనికి రావడానికి శ్రాయశక్తుల కృషి చేశామని అయితే అధికారంలో ఉన్నామనే కాని కార్యకర్తలకు ఎటువంటి న్యాయం చేయలేకపోతున్నామని ఆయన ఆవేదనం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు కొంత వర్గానికి మాత్రమే ప్రాధన్యతనిస్తు తమను ఇబ్బందుకు గురి చేస్తున్నారని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రూప్‌లను ప్రోత్సహిస్తు నిజమైన వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనంతరం ఎంపిటిసి అల్లూరు రాజు మాట్లాడుతు వైసిపి పార్టీ కార్యలయంలో మండల వైసిపి కన్వీనర్‌గా పాణం రమణయ్యపేరు ఇప్పటికి ఉందని అయితే మండలంలో మాత్రం చింతంరెడ్డి సుబ్బారెడ్డి కన్వీనర్‌గా చెప్పుకుంటు వ్యవహారించడం ఏమిటని అంతే కాకుండా నూతన మండల కన్వీనర్‌గా అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్యను ఎమ్మెల్యే నియమించారని పాణం రమణయ్య ప్రకటించినట్లు ఇటీవల కధనాలు వెలువడిన నేపద్యంలో మరసటి రోజు నుండి వార్త కధనాలలో వచ్చిన విషయం అవాస్తవమని సుబ్బారెడ్డి వర్గీయులు ప్రచారం చేయడం అర్ధం కాని పరిస్థితి అని అన్నారు. ఇప్పటికైన అసలైన మండల పార్టీ కన్వీనర్ ఎవ్వారో తెల్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని మండల కన్వీనర్‌గా బిసిలకు చదువుకున్న యువకులకు అవకాశం కల్పిస్తే మండలంలో పార్టీ పూర్వ వైభవం పుంజుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఉదయగిరి జడ్‌పిటిసి మోడి రామాంజనేయులు, నియోజకవర్గ యువజన ప్రధానకార్యదర్శి కల్లూరు రాజారెడ్డి,ఉదయగిరి మాజీ ఎంపిటిసి ఉప్పుటూరు హరి, అబ్బిరెడ్డి లక్ష్మయ్య,పాల్గోన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు



**కావలి, డిసెంబరు 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలికి గురువారం రాత్రి వస్తున్న సందర్భంగా కావలిలో పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. చంద్రబాబు ప్రసగించే పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. ఇద్దరు అడిషినల్ ఎస్పీలు, ఆరు మంది డిఎస్పీలు, పది మంది సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, 20 మంది ఎస్ఐలు, 350 మంది పోలీసులు కావలి జాతీయ రహదారిపై మోహరించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్కాడ్ బృందాలు తనిఖీ తంతు నిర్వహించాయి. కందుకూరులో జరిగిన సంఘటన మూలంగా కావలిలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రజల్ని ఆకర్షించిన రకరకాల బృందాలు





**కావలి, డిసెంబరు 29 ప్రభాతవార్త** ప్రజల్ని ఆకర్షించేలా చంద్రబాబు పర్యటన విజయవంతమయ్యేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో గురువారం రాత్రి కావలిలో కార్యక్రమాలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సియం జగన్ పాలనను దుయ్యబడుతూ కళాకారుల బృందం పాడిన పాటలు అందర్ని ఆకర్షించాయి. కావలి పట్టణ ఉత్తర శివార్లలో పసుపు చీరలు ధరించి మహిళల నృత్యాలు, గుర్రాలపై విక్టరీ సింబల్‌తో చేతులు ఊపడం, విచిత్ర వేషదారణలు, చంద్రబాబు రాక కోసం గజమాల ఏర్పాట్లు కావలిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. 12 సంవత్సరాల అనంతరం చంద్రబాబు నాయుడు కావలికి రావడంతో కావలి జాతీయ రహదారి పసుపుమయమైంది. సాయంత్రం 5 గంటలకే పసుపు జెండాలను రెపరెపలాడిస్తూ జనం తండోపతండాలుగా తరలివచ్చి జిందాబాద్ అన్న నినాదాలతో దద్దరిల్లింపజేశారు. పొట్టి శ్రీరాములు సెంటర్ నాలుగు కూడలి జనంతో కిక్కిరిసిపోయాయి. యువకుల కేరింతలు,



నృత్యాలతో జాతీయ రహదారి దద్దరిల్లింది. కావలి పట్టణ ఉత్తర శివార్ల నుంచి ముసునూరు దాకా చంద్రబాబు ఫ్లెక్స్‌లతో బీద రవిచంద్ర, మాలేపాటి సుబ్బానాయుడులు ముంచెత్తారు. పొట్టి శ్రీరాములు సెంటర్ విద్యుత్ దీపాల కాంతులతో అలరారింది.

## పెన్షన్ల రద్దుపై మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా, అక్రమంగా, దుర్మార్గంగా నెల్లూరు నగరంలోని 167 వార్డు సచివాలయాల పరిధిలో సుమారు 2500 పైగా వివిధ రకాల పెన్షన్లు రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఉదయం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేను పేదల పక్షపాతినని, బలహీర వర్గాల సంక్షేమమే నా ధ్యేయమని, నేను మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు సంక్షేమాన్ని తీసుకొస్తానని చెప్పి సంక్షేమం పేరుతో సంక్షోభం తీసుకొచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షలకు పైగా పెన్షన్లను రద్దు చేసి, అనేక మంది నిరుపేదల కడుపు కొట్టినటువంటి జగన్మోహన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా గుణపాఠం చెబుతారని వివరించారు. పింఛను తీసుకున్నటువంటి వారిని కులాల వారీగా విభజించి, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధుల్ని దారి మళ్లించే విధానాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగాఖండిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రద్దు చేసినటువంటి పెన్షన్లను తిరిగి బేషరతుగా కొనసాగించాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాసులు, యరబోలు రాజేష్, వంశీధర్‌రెడ్డి, విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఫణిరాజు, నాయకులు బాలయ్య గౌడ్, మధు, రాధాకృష్ణ, జీవరత్నమ్మ, నక్కా సత్యనారాయణ, పెంచలయ్య, పంది మస్తానయ్య, శిరిగిరి సత్యనారాయణ, ప్రవీన్, శ్రీధర్, కొండయ్య, మల్లి రవి, శ్రీనివాసులురెడ్డి, వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వాలింటర్లతో ఎమ్మెల్యే మేకపాటి సమీక్ష



**ఉదయగిరి డిసెంబర్ 29 ప్రభాతవార్త** నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరిలో ఎమే మ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గ్రామ వాలింటరీలు,కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉదయగిరిలోని టిటిడి దేవస్థానం భవనంలో సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న మేకపాటి మాట్లాడుతు వాలింటరీలు కన్వీనర్లు ప్రజానాయకులతో అనుబంధాన్ని కొనసాగిస్తు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం యొక్క పధకాలను ప్రజలలోకి తీసుకొని వేల్లేవిధంగా కృషి చేయాలని సూచించారు.వాలింటరీలకు గ్రా మాలలో ఎదురు అయ్యే సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొని వస్తే సమన్వయంతో అధికారులతో మా ట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యనిర్వహణలో ఎవ్వరు అలసత్వం ప్రదర్శించవద్దని సూ చించారు.ఈకార్యక్రమానికి మండల పార్టీ కన్వీనర్ అక్కిబాస్కర్‌రెడ్డి,ఎంపిటిసి గుల్లపల్లి తిరుపతయ్య, సుబ్బారెడ్డి, యజ్దాని, వైసిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలి



**కలువాయి డిసెంబర్ 29 ప్రభాతవార్త** విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని అత్యున్నత స్దానానికి ఎదగాలని వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామానారాయణరెడ్డి ఆకాంక్షించారు.మండల పరిధిలోని అన్ని ప్రాధమికోన్నత పాఠశాలలో ఉండే 373 మంది విద్యార్థులకు 67 మంది ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన 16 వేల 5 వందల విలువగల ట్యాబులను ఆనం ,రెడ్డికార్పోరేషన్ చైర్మన్ సత్యనా రాయణరెడ్డి,జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి ,ఎంఇఒ జి సుధీర్‌బాబు, చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు ద్వారా విద్యావ్యవస్ధలో ఊహించిన మా ర్పులు తీసుకొని వచ్చిందని ఎమే మ్మెల్యే రామనారాయణరెడ్డి పేర్కున్నారు.మండలంలో విద్యావ్యవస్ధకు సేవలు అందిస్తున్న ఎంఇఒ సుధీర్‌బాబును ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎంఇఒకి ఘన సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జనార్దన్‌రెడ్డి, విద్యాకమీటి చైర్మన్ అంకయ్య, సొసైటీ చైర్మెన్ చల్లా సుబ్బరామిరెడ్డి,వైసిపి మండల కన్వీనర్ ఎం.వి కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గోన్నారు.

## పెద్దల దీవెనలే మనకు శ్రీరామరక్ష



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు రోడ్డు ఈఎస్ఐ హాస్పిటల్ ఎదురుగా ఉన్న పెద్దల కొలువు వద్ద సమీపంలోని 26, 27, 28, 29, 32 , 33, 34, 35 డివిజన్లలోని పెద్దలతో ఆశీర్వాద ఆత్మీయ సమావేశంను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా తల్లి, నా తండ్రి, నా అక్క, నా అన్న వయసు కలిగిన పెద్దల సూచనలు, సలహాలతో నెల్లూరు రూరల్ శాసనసభ్యుడిగా ప్రజల్లో మరింత విస్తృతంగా పని చేసేందుకు ఈ అశీర్వాద ఆత్మీయ సమావేశం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. పెద్దల ఆశీర్వాదం, పెద్దల ఆశీస్సులు మనకు శ్రీరామరక్ష అని భావించడంలో నేను కూడా ఒకడినని, ఆహ్వానించిన వెంటనే ఆశీర్వాద ఆత్మీయ సమావేశానికి వందలాది మంది పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు ఆశీర్వదించడానికి వచ్చిన వారికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పెద్దలు, విశ్రాంత ఉద్యోగులతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంంలో 26, 27, 28, 29, 32 , 33, 34, 35 డివిజనర్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో రాజుగా వెలిగిన బీద మస్తాన్‌రావు
## వైసిపిలో ఫ్లెక్స్‌లో కట్టుకోలేని దుస్థితి









**కావలి, డిసెంబరు 29 ప్రభాతవార్త** బీద మస్తాన్‌రావును 25 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ మోసి ఒక రారాజుని చేసిందని, అలాంటి వ్యక్తి వైసిపిలో చేరి కావలి ఎమ్మెల్యేని గెలిపిస్తానని చెప్పడం ఆయనకే తగిందని ఆయన సోదరుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కావలి పట్టణ పొట్టి శ్రీరాములు సెంటర్‌లో చంద్రబాబు సమక్షంలో గురువారం రాత్రి బీద రవిచంద్ర తనదైన శైలిలో మాట్లాడి కావలి జనం చేత చప్పట్లు కొట్టించారు. బీద మస్తాన్‌రావు రాజ్యసభ సభ్యుడుగా ఢిల్లీలో ఒక వెలుగు వెలగొచ్చు కానీ కావలిలో మాత్రం ఒక ఫ్లెక్సీ కట్టుకోలేని దుస్థితిలోకి వెళ్లిపోయాడని దుయ్యబట్టారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒక బకాసరుడు అయితే ఆయనకు తోడు టిడిపి పెంచిన మొక్క బీద మస్తాన్‌రావు అని విరుచుకుపడ్డారు ఈ బకాసురుడైన ఎమ్మెల్యేని రానున్న ఎన్నికలలో ఓడించి కావలిలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. బీద మస్తాన్‌రావు పట్ల ఏమి చేద్దాం అని ప్రజల్ని ఆయన అడగడంతో మస్తాన్‌రావుకు వ్యతిరేకంగా జనం చేయి ఊపారు. కావలిలో ఈ జనప్రభంజన ఉత్సాహాన్ని చూస్తుంటే మళ్లీ టిడిపి రావాలి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా చూడాలి అన్న సంతోషం కలుగుతుందన్నారు. కందుకూరులో జరిగిన సంఘటనకు బాబు ఆందోళనలో వున్నప్పటికీ కావలి ప్రాంత ప్రజలు నిరుత్సాహపడకూడదని వచ్చారన్నారు. మీలో ఉత్సాహాన్ని బాబు చూశారన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పాలన పోవాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుని సియం చేయాలన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణి వ్యాఖ్యల్ని ఖండిస్తూ మండిపడ్డారు. జగన్‌రెడ్డి రావాలంటే ఇనుప కంచెలు, పోలీసుల కవాతుల మధ్య వస్తున్నాడే తప్ప జనంలోకి వచ్చే దమ్ము లేదని చెప్పారు. యధేచ్చగా ప్రజల్లోకి వచ్చే దమ్ము, ధైర్యం ఒక్క చంద్రబాబునాయుడుకే వుందన్నారు. టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే రాక్షస పాలనను అంతమొందించాలన్నారు. చంద్రబాబు సభలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య పిలుపుకు మంచి స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని కావలిలో దేశం బావుటా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఆమె పిలుపుకు జనం వంత పాడటం ఓ హైలెట్‌గా నిలిచింది.



